# అభయ హస్తం

## పట్టణ ఇందిరా క్రాంతి పథం పింఛన్

## మరియు

## బీమా పథకము కర దీపిక

పట్టణ  పేదరిక నిర్మూలనా సంస్థ (**MEPMA**)

హైద్రాబాద్.

# విషయ సూచిక


| క్ర. సం. | విషయము | పేజి సంఖ్య |
|---|---|---|
| 1 | అభయ హస్తం ఫించన్ మరియు బీమా పథకము అవశ్యకత మరియు ఉద్దేశ్యము | 5 |
| 2 | అర్హతలు, ప్రయోజనాలు మరియు నియమ నిబంధనలు | 8 |
| 3 | సభ్యత్వ నమోదు విధానము | 11 |
| 4 | సభ్యుల వివరాల నిర్వహణ విధానము | 16 |
| 5 | సభ్యులు ఫించన్ వాటాధనము చెల్లించు విధానము | 19 |
| 6 | ప్రయోజనాలు పొందు విధానం<br>6.1 ఫించన్<br>6.2 బీమా పొందే విధానము<br>6.3 ఉపకార వేతనాలు పొందే విధానము | 21 |
| 7 | విధులు – బాధ్యతలు<br>7.1 మహిళా సంఘాలు మరియు సమాఖ్యల పాత్ర<br>7.2 జిల్లా ప్రాజెక్ట్ అధికారి, ఐ.కె.పి. అర్బన్<br>7.3 నోడల్ అమలు ఏజన్సీ<br>7.4 ఫండ్ మేనేజర్<br>7.5 సలహాదారు మండలి | 24 |
| 8 | సమాచార నిర్వహణ – సమీక్షా విధానము | 28 |
| 9 | అనుభవాల విశ్లేషణ | 29 |
| 10 | సందేహాలు సమాధానాలు | 31 |
| 11 | సూచిక 1,2 | 40 |
| 12 | అభయ హస్తం ఫించన్ పథకములో దరఖాస్తులు తీర్మానాలు – నివేదికలు | 42 |
| | | |

# 1. అభయ హస్తం ఫించన్ మరియు బీమా పథకము అవశ్యకత మరియు ఉద్దేశ్యము

ఇందిరా క్రాంతి పథం కార్యక్రమము క్రింద మన రాష్ట్రంలోని ఒక కోటి ఇరవై ఐదు లక్షల మంది గ్రామీణ మరియు పట్ట ణ  పేద మహిళలు స్వయం సహాయక సంఘాలుగా ఏర్పడి తదుపరి స్థాయిలో గ్రామ సమాఖ్యలు / స్లమ్ సమాఖ్యలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది.  తద్వారా అనేక ఆదాయ అభివృద్ధి కార్యక్రమములను విజయ వంతముగా నిర్వహించుకుంటూ సభ్యులు పేదరికము నుంచి బయట పడటానికి వ్యక్తిగతంగా, సామూహికంగా ప్రయత్నించి విజయ వంతము కావటము మన అందరికి తెలిసిన విషయమే.

ఈ రోజు మన మహిళల ఆర్ధిక సామాజిక స్థితి ఒకసారి ఆలోచిస్తే, పొద్దు పొడిచిన దగ్గర నుంచి బాగా పొద్దు పోయే వరకు ఇంటి పని, వంట పని, బట్టలుతకటము, పొలము పని, పని. . పని. . పని. .. ఒక రోజు కాదు, నెల రోజులు కాదు, సంవత్సారాల తరబడి వయస్సు ఉడికి పోయే వరకు పని చేస్తూనే ఉంటారు.

ఎప్పుడూ నాపిల్లలు, నా భర్త, నాసంసారం అనే ఆలోచన తప్ప కానాకుర్ అనేది కలలో కూడ అనుకోలేదు. ఈ రూపాయి మిగిలితే నా పిల్లలకు పనికొస్తుందని, ఎంతో మంది మనలో తన కోరికలను, ఆలోచనలను చంపుకొని, సగం తిండి తిని, మంచి బట్టలు కూడ క ట్టు కోకుండా జీవిస్తున్నారు.

- చివరికి ఏ మయ్యింది. . . . ?
- ముసలి తనం వస్తుంది.
- చూపు ఆనదు.  కాళ్ళు కదలవు.
- అనారోగ్యము. దమ్మిడీ ఆదాయము ఉండదు.
- కొడుకులు, కోడళ్ళ వాళ్ళ వాళ్ళ పనిలో బిజీ, బిజీ, బిజీ ,.
- చివరికి మనమే వాళ్ళకి అడ్డంగా ఉన్నామనే భావన.



1: వృద్ధాప్యంలో అవస్థలు

కాని సంపాదనలేనప్పుడు ఆత్మీయత లేదు, ఆదరణలేదు. అందరికి బరువు అవుతున్నారు నేటి వృద్ధ మహిళలు. అట్టి వారికి జీవితము పై విరక్తి కలుగుతుంది. అందుకే కావాలి మన మహిళలకు వృద్ధాప్యంలో ఆదుకొనే భద్రత. ముసలి తనంలో మనకుంటూ కొంత డబ్బు ఉండాలి. డబ్బు ఉంటే ఒకరిపై ఆధార పడాల్సిన అవరము లేదు. ఒకరిని ధేహి అని అడుక్కోవలసిన అవసరము లేదు.

సంపాదించే వయసులో ఉన్న సమయములో కూడ భవిష్యత్ గురించి ఆలోచన చేయకుండా ఏ రోజు సంపాదన ఆరోజు నే ఖర్చు చేయటము, మరియు కొద్ది పాటి పొదుపులు మరియు ఆస్తులు సమకూర్చుకున్నప్పటికి అవి వృద్ధాప్య అవసరాలకు ఆదుకోని ప్రస్తుత పరిస్థితులలో అనేక మంది వృద్ధ మహిళలు తమ వృద్ధాప్య జీవన గమనాన్ని ఎన్నో ఒడి దుడుకులతో గడపటము గమనించటము జరుగుచున్నది.

ఇట్టి పరిస్థితులను గుర్తించిన మన ముఖ్య మంత్రి డా॥ వై.యస్. రాజశేఖరరెడ్డి గారు తేది:07.12.08న జరిగిన సంఘ లీడర్ల ప్రాంతీయ సదస్సుల్లో ఈ పింఛన్ పథకం గురించి వారికి వివరించి వారి సలహాలు సూచనలను అందజేయమని తెలపడం జరిగింది. ఈ విషయంగా సంఘ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు సమావేశాలలో చర్చించి, జిల్లా సమాఖ్య ప్రతి నిధులు 21 జనవరి, 2009 జరిగిన సమావేశంలో ముఖ్య మంత్రి గారికి నివేదించడం జరిగింది.

తద్వారా అభయ హస్తం ఇందిరా క్రాంతి పథం పింఛన్ పథకంను రూపొందించి 6 ఫిబ్రవరీ, 2009న ప్రవేశ పెట్టడం జరిగింది.

ఫించన్, బీమా ప్రయోజనాలు మరియు ఉపకార వేతనాలు అందించే సమగ్ర సామాజిక భద్రత పథకంగా దీనిని రూపొందించడం జరిగింది.

## పథకం యొక్క ఉద్దేశ్యాలు:

1. సభ్యురాలు సంపాదించే వయసులో రోజుకొక రూపాయి దాచుకుంటే దానికి జతగా ప్రభుత్వముకూడా మరొక రూపాయి చేర్చి, సభ్యులకు 60 ఏళ్ళు నిండగానే ప్రతినెలా స్థిరమైన ఆదాయము వచ్చే విధముగా సభ్యురాలు బ్రతికున్నన్ని రోజులు ఆర్థిక స్వేచ్ఛా మరియు మనో ధైర్యం కల్పించడం.
2. సభ్యురాలికి వృద్ధాప్యములో ఆసరాగా ఉండే ఫించన్ తో పాటుగా, సంపాందిచే వయస్సులో అకాల మరణానికి లోనయితే బీమా కల్పించటము ద్వారా కుటుంబ సభ్యులకు సామాజిక భద్రత కల్పించడం.
3. సభ్యురాలు ఫించన్ ఖాతాలో జమ అయిన కార్పస్ (సభ్యురాలు కూడబెట్టిన వాటా ధనము, ప్రభుత్వ వాటాధనము, వడ్డీ) కూడ సభ్యురాలి కుటుంబ సభ్యులకు అందించటము జరుగుతుంది.
4. ఈ పింఛన్ ద్వారా సభ్యురాలికి సమాజంలో గౌరవం పెంచడం.
5. ఈ పింఛన్ నిశ్చితంగా గర్వంగా బ్రతకడానికి ఒక బరోసా మరియు ఆసరా లభించడం.
6. ఈ పింఛన్ ద్వారా సంఘంలో ఉన్న సభ్యురాలికి ఒక ఉద్యోగస్తురాలి వలె గుర్తింపు కల్పించడం.

## 2. అర్హతలు, ప్రయోజనాలు మరియు నియమ నిబంధనలు

అభయ హస్తం ఐక్య పింఛన్, భీమా పథకములో చేరటానికి స్వయం సహాయక సంఘాలలోని మహిళా సభ్యులకు క్రింది అర్హతలు అవసరము.

**అర్హతలు:**

1. ఐ.కె.పి చే గుర్తించబడిన స్వయం సహాయక సంఘాల లోని సభ్యులు మాత్రమే. గ్రామీణ ప్రాంతాలలో, ఈ జాబితా సెర్ప్ నుంచి అందించ బడుతుంది. .పట్టణ ప్రాంతాలలో **www.ap.mepma.gov.in website** లో గుర్తింపు పొందిన ఐ.కె.పి. గ్రూపుల వివరాలు పొందుపరచబడ్డాయి.
2. 18 సం॥ రాల నుండి 60 సం॥ రాలలోపు వయస్సు కలిగి ఉండాలి. మొదటి అవకాశముగా ప్రస్తుతము 18 సంవత్సరాలకు పైబడిన అందరికి అవకాశము కల్పించబడినది.
3. సంఘములోని మహిళలు తెల్ల రేషన్ కార్డ్ కలిగి ఉంటేనే అర్హులు.
4. సభ్యురాలు కనీసము ఒక సంవత్సరం పాటు సంఘంలో చురుకుగా సభ్యురాలై ఉండాలి. (01.12.08 నాటికి ఒక సంవత్సరము పాటు సంఘములో ఉండి, కనీసము 80% పొదుపు మరియు 80% హాజరు ఉండాలి.)

సభ్యురాలి పై అర్హతలను స్వయం సహాయక సంఘము మరియు స్లమ్ సమాఖ్య ధృవీకరించాలి.

**నిబంధనలు:**

1. ఈ పథకములో సభ్యత్వము పూర్తిగా స్వచ్చందము.
2. ఈ పథకంలో చేరిన సభ్యురాలు కనీసం రోజుకు ఒక రూపాయి వాటా ధనంగా చెల్లించాలి. దానికి ప్రభుత్వం రోజుకు ఒక రూపాయి మాత్రం జమ చేస్తుంది.




2 సహవాటా ధనం చెల్లింపు

3. ఈ పథకంలో చేరిన మొదటి సంవత్సరంలో సంవత్సర వాటా దనం మొత్తంగా బ్యాంకు పింఛన్ ఖాతాలో జమ చేయాలి.

4. రెండు సంవత్సరాల పాటు వరుసగా వాటా ధనము చెల్లించనట్లయితే, సభ్యత్వము రద్దు చేయబడుతుంది. అప్పటి వరకు సభ్యురాలి ఖాతాలో జమ అయిన సభ్యురాలి వాటాధనము మరియు వడ్డీ మాత్రమే సభ్యురాలికి తిరిగి చెల్లించటము జరుగుతుంది.

5. సభ్యులు జమచేసిన వాటాధనము మరియు ప్రభుత్వము జమ చేసిన వాటాధనము ఎల్.ఐ.సి లాంటి ప్రభుత్వరంగ ఫండ్‌మేనేజర్ ల వద్ద సురక్షిత పెట్టుబడులుగా ఉంచి దానిపైన వచ్చు వడ్డీని బట్టి సభ్యురాలికి రూ.లు 500/- నుండి ఆపైన ఫించన్ చెల్లింపు ఉంటుంది.
6. 51 సంవత్సరాల పైబడి 60 సంవత్సరాలలోపు సభ్యులు పథకములో చేరినట్లయితే 60 సంవత్సరాల దాటిన తరువాత ఫించన్ తీసుకోవాలంటే కనీసము 10 సంవత్సరాల వాటాదనము అనగా రూ. 3650/- చెల్లించాలి. 50 సంవత్సరముల పైబడిన వారు తాము చెల్లించవలసిన వాటా ధనము తగు వాయిదాలలో చెల్లించాలి. తరువాతనే ఫించన్ పొందటానికి అర్హులు. ఉదా:- 55 సం.రాల తర్వాత చేరినట్టయితే, (3650/5 = 730) ప్రతి సంవత్సరం తప్పనిసరిగా 730/- రూపాయలు చెల్లించాలి.
7. ప్రస్తుతము మాత్రము 18 సంవత్సరముల పైబడిన అందరికి ఈసంవత్సరము (2009) మాత్రమే నమోదు చేసుకోనే అవకాశము కల్పించబడినది. వచ్చే సంవత్సరము నుండి

కేవలము 18-60 సం.రాల వరకే పరిమితం. తరువాత సంవత్సరం నుండి కేవలం 18 నుంచి 40 సంవత్సరముల లోపు వయస్సు ఉన్న సభ్యులకు మాత్రమే అర్హత ఉంటుంది.

8. ప్రతి సంవత్సరము ఫిబ్రవరి మరియు మార్చి నెలలో మాత్రమే కొత్త సభ్యులను నమోదు చేసుకోవటము జరుగుతుంది.

## ప్రయోజనాలు:

1. సభ్యురాలికి 60 సంవత్సరాలు నిండిన తరువాత ప్రతి నెలా ఫించన్ చెల్లించబడుతుంది.
2. సభ్యురాలు పథకములో చేరిన వయస్సును బట్టి మరియు జమ చేసిన వాటాధనమును బట్టి ప్రతి నెలా కనీసము రూ. 500/- ల నుంచి రూ.లు 2200/- వరకు పింఛన్ పొందే అవకాశము ఉంటుంది.
3. 18 సం.లు నుంచి 59 సంవత్సరముల వయస్సు కల సభ్యురాలు చనిపోయినట్లయితే: (ఫించన్ తీసుకోక ముందు) - సభ్యురాలు చెల్లించిన వాటాధనము, ప్రభుత్వము జమ చేసిన వాటాధనము మరియు దానిపైన వచ్చిన వడ్డీ కలిపి నామినికి చెల్లించబడును. దీనితోపాటుగా

   - సహజ మరణము అయితే బీమా ప్రయోజనము రూ.లు: 30000/-
   - ప్రమాద మరణము అయితే బీమా ప్రయోజనము రూ.లు 75000/-
   - ప్రమాదము వలన శాశ్వత పూర్తిఅంగవైకల్యం సంభవిస్తే రూ.లు 75000/-
   - ప్రమాదము వలన శాశ్వత పాక్షికఅంగవైకల్యం సంభవిస్తే రూ.లు 37500/- చొప్పున కూడ చెల్లించబడుతుంది.

4. 60 సంవత్సరములు దాటిన సభ్యురాలు ఫించన్ తీసికొనే సమయములో మరణిస్తే, ఆరోజుకి సభ్యురాలి ఖాతాలో ఉన్న నికర కార్పస్ మొత్తాన్ని నామినికి చెల్లించడము జరుగుతుంది.
5. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన సభ్యుల యొక్క ఇద్దరు పిల్లలకు 9వ, 10వ తరగతి, ఇంటర్మీడియట్ మరియు ఐ.టి.ఐ చదువుచున్నప్పుడు సంవ త్సరానికి రూ.లు 1200/- ఉపకారవేతనము కూడా జనశ్రీ బీమా యోజన ప్రయోజనలాద్వారా చెల్లించబడును.

# 3. సభ్యత్వ నమోదు విధానము

- స్లమ్ పరిధిలోని అర్హులైన సభ్యులను పింఛన్ పథకములో నమోదు చేయు బాధ్యత స్లమ్ సమాఖ్య తీసుకోవాలి.  పట్టణాలలో స్లమ్ సమాఖ్యలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తాయి. స్లమ్ సమాఖ్యలేని చోట ఎస్.హెచ్.జి.లు ఈ బాధ్యత నిర్వహిస్తాయి.
- సభ్యులను నమోదు చేయటానికి స్లమ్ సమాఖ్య సభ్యత్వ నమోదు టీంలను ఏర్పాటు చేస్తుంది.  ప్రతి టీంలో ఇద్దరు సభ్యులుంటారు.  ఈ టీమ్ సభ్యులుగా సంఘంలో ఉండి, చదువుకున్న ఉత్సాహవంతులైన, యువతులను ఎంపిక చేసుకోవాలి.
- ఒకరు స్వయం సహాయక సంఘాల  నుంచి స్లమ్ సమాఖ్య గుర్తించిన సభ్యురాలు కాగా మరొకరు స్లమ్ సమాఖ్యలో పనిచేసిన రిసోర్స్ పర్సన్
- సభ్యత్వ నమోదు టీంకు 15 సంఘాలను మాత్రమే కేటాయించాలి.  అంతకన్నా ఎక్కువ సంఘాలు ఉన్నట్లయితే ప్రతి పది సంఘాలకు ఒక టీంను ఏర్పాటు చేసుకోవాలి.
- స్లమ్ సమాఖ్య స్థాయిలో గుర్తించిన అభయ హస్తం పింఛన్ భీమా– సభ్యత్వ నమోదు టీం సభ్యులకు పట్టణ స్థాయిలో శిక్షణా కార్యక్రమము నిర్వహించటము జరుగుతుంది.
- స్లమ్ సమాఖ్య స్థాయిలో సమావేశం నిర్వహించి సంఘాల శిక్షణా ప్రణాళికను తయారు చేసి టీం సభ్యులకు అందించాలి.



3. సంఘంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం

## సభ్యులకు అవగా హన కల్పించడం :

- సభ్యత్వ నమోదు టీం సభ్యులు  సంఘం అత్యవసర సమావేశమునకు హాజరయి సంఘ సభ్యులకు మరియు కుటుంబ సభ్యులకు ఈ పథకముపై పూర్తి స్థాయి అవగా హన కల్పించ వలసి ఉంటుంది.

- సభ్యత్వ నమోదు టీం సభ్యులు సంఘ సభ్యులకు అవగా హన కల్పించుటకు క్రింద తెల్పిన పద్దతులు వాడాలి:
    1. డాక్యుమెంటరీ ఫిల్మ్ ను చూపించడము.
    2. శిక్షణలో బొమ్మల చార్టులను ఉపయోగించాలి.
    3. సభ్యురాలి వారీగా ప్రస్తుత వయస్సులో ఈ పథకములో చేరితే ఆ సభ్యురాలికి వృద్ధా ప్యములో ఎంత ఫించన్ పొందే అవకాశము ఉన్నది కేలెండర్ సహాయముతో తెలియ చేయాలి.
    4. ఫించన్ మాత్రమే కాక జీవిత బీమా మరియు ఉపకార వేతనాల ప్రయోజనాన్ని ఉదాహరణలతో తెలియ పర్చాలి.
    5. సభ్యులకు కలిగే సందే హాలకు తగిన సమాధానాలతో పూర్తి అవగా హన కల్పించాలి.
    6. స్థానికంగా కొంత మేరకు మెరుగైన జీవనాన్ని గడిపి ప్రస్తుతం నిరాదరణకు గురై ఏ ఆసరా లేక బాద పడుతున్న మహిళల జీవన పరిస్థితులను ఉదహరించాలి. (కేస్ స్టడీ రూపంలో)

- సభ్యులకు అవగా హన కల్పించిన పిదప ఆసక్తి చూపిన సభ్యులను నిర్ణీత దరఖాస్తును పూర్తిగా నింపే విధానము, దానికి అనుసందానము చేయవలసిన ధృవీకరణ పత్రములు సిద్దము చేసుకొనటానికి తగిన సూచనలు ఇవ్వాలి.

# సభ్యత్వ నమోదు విధానము

| | |
|---|---|
| సభ్యురాలు | ♦ ధరఖాస్తు సమర్పించాలి<br>♦ అర్హతల ధృవీకరణ పత్రాలు జతపరచాలి |
| సంఘం | ♦ ధరఖాస్తు పత్రాలను పరిశీలించి తీర్మాణము ద్వారా ఆమోదించాలి. |
| స్లమ్ సమాఖ్య | ♦ స్లమ్ సమాఖ్య ధరఖాస్తులను పరిశీలించి అట్టి వివరాలను, పత్రాలను మున్సిపల్ కమీషనర్‌కి అందజేయాలి. |
| పట్టణ స్థాయి లో కమీషనర్ | ♦ ధరఖాస్తులను పరిశీలించి వివరాలను కంప్యూటరీకరణ చేయాలి. కంప్యూటరీకరించిన సభ్యుల వివరాలను స్లమ్ సమాఖ్య ద్వారా సంఘాలకు అందజేయాలి. |
| స్లమ్ సమాఖ్య | ♦ స్లమ్ సమాఖ్య / సంఘం / సభ్యురాలు కంప్యూటర్ కపీని పరిశీలించి అవసరమైతే మార్పులు చేసి సంబంధిత సి.ఓ.కి పంపాలి. |
| సి.ఓ. | ♦ స్లమ్ సమాఖ్య నుంచి వచ్చిన దరఖాస్తులను సంబంధిత ఆధారాలతో అర్హత ఉన్నట్లైతే ధృవీకరించాలి. |
| మున్సిపల్ కమీషనర్ / ప్రాజెక్టు డైరెక్టర్ | ♦ సి.ఓ. ద్వారా అందిన వివరాలను మార్పులను కంప్యూటర్‌లో నమోదు చేయించి వాటా ధనం చెల్లింపుకై డిమాండ్ నోటీసులను సంఘం వారిగా స్లమ్ సమాఖ్యకు అందజేయాలి. |
| సంఘం | ♦ డిమాండ్ నోటీసు ద్వారా వచ్చిన వివరాల ఆధారంగా అభయహస్తం జాయింట్ అకౌంట్‌లో సభ్యత్వ రుసుము మరియు వాటా ధనం చెల్లించాలి. |
| మున్సిపల్ కమీషనర్ | ♦ సభ్యుల వివరాలు కంప్యూటర్‌తో సరిచూసుకొని బ్యాంకు ఖాతాలో జమ అయిన మొత్తాలను సరిచూసుకొని ప్రత్యేక సి.డి. ద్వారా జిల్లా సెంటర్‌కు పంపాలి. |

| | |
|---|---|
| జిల్లా సెంటర్, పి.డి., ఐ.కె.పి. అర్బన్ | ♦ సభ్యుల వివరాలను పరిశీలించి క్రోడీకరించాలి.<br>♦ ఆ వివరాలను మెప్మాకు అందించాలి. |
| మెప్మా | ♦ జిల్లాల నుండి వచ్చిన వివరాలను క్రోడీకరించి సెర్ప్‌కు అందజేయాలి. |
| సెర్ప్ | ♦ మెప్మా ద్వారా అందిన వివరాలను క్రోడీకరించి ఎల్.ఐ.సి. వారికి అందజేయాలి. |

# సభ్యుల వాటా ధనం చెల్లింపు విధానము



# 4. సభ్యుల వివరాల నిర్వహణ విధానము

## స్వయం సహాయక సంఘు స్థాయిలో:

1. పథకములో సభ్యత్వము కొరకు ప్రతి సభ్యురాలు స్వచ్ఛందంగా వ్యక్తిగత దరఖాస్తు చేయాలి. తెల్ల రేషన్ కార్డ్ జిరాక్స్ కాపిని జతచేయాలి. ఇట్టి జిరాక్స్ పై సి. ఓ. , ధృవీకరించాలి.
2. ఆమె తన వయస్సును నిర్ధారించి, సంబంధించిన ధృవీకరణ పత్రము ధరఖాస్తుతో పాటు జత చేయాలి. (వోటర్ గుర్తింపు కార్డ్ / రేషన్ కార్డ్ /స్కూల్ సర్టిఫికేట్)
3. సభ్యులు గత సంవత్సరకాలముగా సంఘు కార్యక్రమాలలో 80% హాజరు మరియు 80% పొదుపు కలిగి చురుకుగా పాల్గొని ఉన్నారా! లేదా! సంఘం నిర్ధారించాలి.
4. సభ్యుల వ్యక్తిగత దరఖాస్తులను స్వ యం సహాయక సంఘు సమావేశములో పరిశీలించి, అర్హత కల సభ్యులను సంఘు తీర్మాణము ద్వారా నమోదుకై సిఫారసు చేయాలి.
5. స్వయం సహాయక సంఘము తమ సంఘు తీర్మాణము మరియు సభ్యుల వ్యక్తిగత దరఖాస్తులను స్లమ్ సమాఖ్యకు అందించాలి.

## స్లమ్ సమాఖ్య స్థాయిలో:

1. స్లమ్ సమాఖ్య సమావేశములో స్వయం సహాయక సంఘము వారీగా అందిన తీర్మాణాలు, సభ్యుల వ్యక్తిగత దరఖాస్తుల వివరాలను అందరికి చదివి వినిపించాలి. స్లమ్ సమాఖ్యలో సభ్యత్వం కలిగి ఉన్నారా! లేదా నిర్ధారించాలి.
2. దరఖాస్తు చేసుకున్న ప్రతి సభ్యురాలు గత ఒక సంవత్సరముగా సంఘములో చురుకుగా ఉన్నది లేనిది పరిశీలన చేయాలి.
3. దరఖాస్తు చేసుకున్న సభ్యురాలిపేరు తెల్ల రేషన్ కార్డులో ఉన్నది లేనిది పరిశీలన చేయాలి.
4. అర్హత కల సభ్యులను పథకములో నమోదు చేయుటకు స్వయం సహాయక సంఘు తీర్మాణాన్ని ధృవీకరించి స్లమ్ సమాఖ్య తీర్మాణము ద్వారా ఆమోదించాలి.

## పట్టణ స్థాయిలో:

- సభ్యుల వివరాలను కంప్యూటరైజేషన్ చేయించుటకు డాటా ఎంట్రి సెంటర్‌కు అందించాలి. సంఘం కోడ్‌ను, సభ్యురాలి కోడ్‌ను కమీషనర్ / కేటాయిస్తుంది.
- కంప్యూటరైజేషన్ చేసిన వివరాలను స్వయం సహాయక సంఘము వారీగా ప్రింట్ చేసి అట్టి వివరాలను పరిశీలనకై స్లమ్ సమాఖ్య సంభందిత సిబ్బంది ద్వారా పంపించటము జరుగుతుంది.
- పట్టణ స్థాయి నుంచి అందిన సంఘమువారి స్టేట్‌మెంట్ ను స్లమ్ సమాఖ్యలో స్వయం సహాయక సంఘం ద్వారా పరిశీలించి తప్పులు ఉంటే సరిచేసి అట్టి స్టేట్‌మెంట్‌ను కమ్యూనిటీ ఆర్గనైజర్‌కి అందించాలి.

## సభ్యుల అర్హతల వివరాలను అధికారులచే పరిశీలన: (**Third party verification by external staff**)

- ఒక్కొక్క స్లమ్ సమాఖ్యకు సంభందించిన సభ్యుల సమర్పించిన దరఖాస్తులను పరిశీలన చేసి నిర్ధారించేందుకు సి. ఓ.లు మరియు పి.ఆర్.పి.లు బాధ్యత తీసుకోవాలి.
- సి. ఓ.లు మరియు పి.ఆర్.పి.లు / స్లమ్ సమాఖ్యను సందర్శించి, సభ్యుల అర్హతల వివరాలను పరిశీలించుటకై రికార్డులను తనిఖీ చేసి సంఘం వారీగా నివేదిక రూపొందించాలి. తనిఖీ చేయు సంధర్భములో తప్పులు దొర్లినచో సంభందిత సి. ఓ.లు మరియు పి.ఆర్.పి.లను భాధ్యులుగా చేయబడును.

## పరిశీలన చేయు రికార్డుల వివరాలు:

- సంఘం బ్యాంక్ పొదుపు ఖాతా పుస్తకము.
- సంఘం తీర్మానాల పుస్తకము
- వయస్సు ధృవీకరణ పత్రము
- సంఘం సమావేశ హాజరు పుస్తకము
- స్లమ్ సమాఖ్యలో సభ్యత్వానికై సభ్యురాలు చెల్లించిన వాటాధనము రశీదు.
- సభ్యురాలి తెల్ల రేషన్ కార్డు
- సభ్యురాలి వ్యక్తిగత పాస్ పుస్తకము.

పరిశీలన టీం ఈ రికార్డుల తనిఖీని స్లమ్ సమాఖ్య ప్రతినిధుల సమక్షంలో లేదా సంఘ ప్రతినిధుల సమక్షంలో పూర్తి చేసి, అర్హత కల సభ్యులను నమోదుకై సిఫారసు చేస్తూ, కమీషనర్‌కు అందచేస్తారు.

- అట్టి వివరాలను కమీషనర్ పరిశీలించి వాటా ధనం చెల్లింపుకై స్లమ్ సమాఖ్య మరియు సంఘాలకు, సంఘం వారిగా కంప్యూటర్ జనరేటెడ్ డిమాండ్ నోటీసు అందజేస్తారు.

# 5. సభ్యులు ఫించన్ వాటాధనము చెల్లించు విధానము

1. సభ్యురాలు రోజుకి రూపాయి చొప్పున సంవత్సరానికి రూ.365/-లు కనీస వాటాధనము చెల్లించవలసి ఉంటుంది.
2. సంఘ సభ్యుల అర్హతల ధృవీకరణ అనంతరం, అర్హులైన వారిని నమోదు చేసికొని, సభ్యులు వారి వాటా ధనం చెల్లించవలసిన వివరాలతో కమీషనర్ డిమాండ్ నోటిసు ప్రతులను జారీ చేస్తారు.
3. డిమాండ్ నోటిసులోని వివరాలు సంఘం ఆమోదించి, నోటీసు ప్రతిని సంఘం వద్ద రికార్డు చేసుకొని, **కమీషనర్/పి.డి. అభయహస్తం ఆంధ్రాబ్యాంకు** అకౌంట్‌లో **పేయిన్ స్లిప్** ద్వారా జమచేయాలి.
4. వాటా ధనం చెల్లింపుకై సంఘం ఖాతాలో ముందుగానే వాటా ధనం మొత్తాన్ని సభ్యులు జమ చేయాలి.
5. వాటాధనం చెల్లింపు ముగిసిన అనంతరం, సంఘం వారిగా చెల్లింపు నివేదిక బ్యాంక్ మేనేజర్ గారు ధృవీకరించిన చెల్లింపు నివేదిక (సంఘం వారిగా) ఆధారంగా కంప్యూటర్‌లో సంఘం మరియు సభ్యురాలి వారిగా నమోదు చేయాలి.
6. కమీషనర్ / ప్రాజెక్ట్ డైరెక్టర్, మెప్మా  ఖాతాలో జమ అయిన మొత్తం రూ॥లు బ్యాంక్ నివేదికలో సరిచూసుకోవాలి.
7. మెప్మా హెడ్ ఆఫీస్ అనుమతి పొందిన తర్వాత అభయహస్తం ఖాతానుండి వాటాధనం మొత్తం రూపాయలను **SERP** ఖాతాకు బదిలీ చేయవలెను.
8. కమీషనర్ సభ్యుల వాటాధనం, సభ్యుల వివరాలను **పి.డి., మెప్మాకు** అందజేయాలి.
9. ఈ పథకంలో నమోదయిన సభ్యులు భీమా మరియు ఇతర సేవలు పొందుటకై సర్వీసు చార్జిగా చేరిన మొదటి సం॥ 35 రూపాయలు, తర్వాత సంవత్సరం నుండి 15 రూ.లు అభయహస్తం ఖాతాకు  స్లమ్ సమాఖ్య / సంఘాల ద్వారా చెల్లించాలి.
10. వాటాధనము రూ.లు మొత్తం 365/-సంవత్సరానికి ఒకసారి చెల్లిస్తే రికార్డుల నిర్వహణ తేలికవుతుంది.
11. వాటాధనము చెల్లించటానికి (మొదటి సంవత్సరములో మాత్రము ) సంఘ సభ్యులందరు కలసి తీర్మానము చేసి అర్హులైన, నమోదు చేసుకున్న అందరి సభ్యులకు సంబంధించిన వాటాధనము మొత్తాన్ని సంఘ నిధి నుంచి సంబంధిత పట్టణ స్థాయి అభయహస్తం పించన్ ఖాతాకు బదిలీ చేయాలి.

12. సంవత్సరము నుండి సభ్యుల వాటా ధనము ప్రతి నెలా సంఘం ఖాతాలో జమ చేసి, సంవత్సరము పూర్తయిన తర్వాత సంఘములో జమ అయిన సభ్యుల ఫించన్ వాటాధనము మొత్తాన్ని పట్టణస్థాయిలో అభయహస్తం పించన్ ఖాతాకు బదిలీ చేయాలి.

13. మొదటి సంవత్సరములో సభ్యురాలు వాటాధనము రూ.365/-తో పాటుగా సభ్యత్వ మరియు సేవా రుసుముగా అదనంగా రూ.35/- కలిపిమొత్తం రూపాయలు రూ.400/- చెల్లించాలి. రెండవ సంవత్సరము నుంచి సభ్యులకు ఫించన్, భీమా యోజనాలు మరియు ఉపకారవేతనాలు అందించుటకుగాను సేవా రుసుము రూ.15/- వాటా ధనంతో కలిపి (రూ.365+15) రూ.380/- చొప్పున చెల్లించవలసి ఉంటుంది.

14. సంఘ సమావేశంలో చర్చించుకొని సభ్యుల వాటా ధనం చెల్లింపు వివరాలను సంఘ తీర్మానంలో నమోదు చేయాలి.

15. సంఘ ప్రతినిధులు బ్యాంకు రశీదు రూపకంగా బదిలీ చేసిన వాటాధనం వివరాలను, సభ్యుల వివరాలను పట్టణస్థాయిలో కంప్యూటర్‌లో వెంటనే నమోదు చేయించుకోవాలి. సి. ఓ. దీనికి పూర్తిగా బాధ్యత వహించాలి.

16. కంప్యూటర్‌లో నమోదైన వాటా ధనం మరియు సభ్యుల వివరాలు పట్టికను పట్టణస్థాయిలో సరిచూసుకొని సభ్యుల వివరాలను పి.డి., మెప్మాకు, వాటా ధనంను సెర్ఫ్ ఫించ న్ ఖాతాకు అందించాలి.

17. ఎట్టి పరిస్థితులలోను సి. ఓ.లు గాని ఎన్‌రోల్‌మెంట్ టీమ్‌లుగాని నగదు తీసుకోకూడదు. సంఘం ప్రతినిధులు నేరుగా అభయహస్తం అకౌంట్‌కు **పేయిన్ స్లిప్ ద్వారా లేదా పే ఆర్డర్ ద్వారా మాత్రమే చెల్లించాలి.**

# 6. ప్రయోజనాలు పొందు విధానం

## 6.1 పింఛను




**4. వ్యక్తిగత బ్యాంకు ఖాతా ద్వారా పింఛన్ పొందుట**

- ప్రతి సంవత్సరం ఎప్రిల్ 1వ తేదీ నాటికి 60 సం. రాలు నిండిన వారిని గుర్తించి, వారికి అదే మాసం నుండి పింఛను అందజేయడం జరుగుతుంది.
- ఈ వివరాలతో ఆయా ఎస్. ఎల్. ఎఫ్‌ల ద్వారా అర్హులైన వారందరికి బ్యాంకులో వారి పేరు మీదుగా వ్యక్తిగత పింఛను ఖాతాను ప్రారంభించుకునేటట్లు చూడాలి. ప్రతి సంవత్సరం ఫిబ్రవరిలో జరిగే నమోదు కార్యక్రమముతోపాటు ఈ బాధ్యతను నిర్వర్తించాలి.
- ఖాతాలు ప్రారంభించిన వారి వివరాలను పట్టణస్థాయిలో సాఫ్టవేర్ డేటాలో రికార్డు చేసి, ఎల్.ఐ.సి. వారికి అప్‌లోడ్ చెయ్యాలి. – యం.యస్. ఇన్‌చార్జ్.
- ప్రతి నెలా ఒకటో తేదిన అర్హులైన వారందరికి పింఛను వారి ఖాతాలో జమ అయినదో! లేదో! నిర్ధారించుకోవాలి. ఇందుకొరకు పట్టణస్థాయి ఇన్‌చార్జి సంబంధిత బ్యాంకుల నుండి ప్రతి నెలా స్టేట్ మెంట్లు తీసుకొని, డేటాతో సరిచేసుకొని, నిర్ధారించుకోవాలి.

- సభ్యురాలు వరుసగా రెండు సంవత్సరాలు వాటా ధనం చెల్లించకపోతే ఆమెకు ఈ పింఛన్ పథకము వర్తించదు.  అప్పటివరకు ఆమె చెల్లించిన వాటా ధనం మరియు వడ్డీనీ మాత్రమే ఆమెకు చెల్లించడం జరుగుతుంది.

- పింఛన్ పొందుతున్న సభ్యురాలు చనిపోతే అప్పటి వరకు ఉన్న నికర వాటా ధనం నామినీకి చెల్లించ బడును.

## భీమా పొందే విధానం (ఇన్సూరెన్స్)




5. సభ్యురాలి భీమా మొత్తాన్ని నామినీకి అందించుట

ఈ పథకంలో 59 సం.ల లోపు సభ్యురాలు మరణించినట్లైతే ప్రస్తుతం ఉన్న జనశ్రీ భీమా ప్రయోజనాలు చెల్లింపు విధముగానే ఈ చెల్లింపులు జరుగుతాయి మరియు క్లేమ్ పరిష్కారంతో పాటు పింఛన్ వాటా ధనమును ప్రభుత్వ వాటా ధనమును వడ్డీతో సహా నామినీకి అందజేయడం జరుగుతుంది.

భీమా సేవలను అందించే నిమిత్తం జిల్లా సమాఖ్యలో కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం జరుగుతుంది.  దీని ద్వారా సభ్యురాలు మరనించిన వెంటనే ఆమె కుటుంబ సభ్యులు కాల్ సెంటర్‌కు తెలియజేస్తే జిల్లా సమాఖ్య వారు ముందుగా రూ.5000/- భీమా మిత్రాలకు అందజేస్తారు. వారు పట్టణములో స్లమ్‌కు వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించి మరణాన్ని నిర్ధారించుకొని నామినీకి అట్టి రూపాయలను అందజేస్తారు.

వారంరోజుల లోపు సంబంధిత మరణ ధృవీకరణ పత్రాలు దరఖాస్తుదారు జిల్లా సమాఖ్యకు అందజేసినట్లైతే అట్టి పత్రాలను వారు పరిశీలించి యల్.ఐ.సి. వారికి అందజేస్తారు. వారు సభ్యురాలు మరణించిన రకమును అనుసరించి జిల్లా సమాఖ్య వారికి అట్టి మొత్తాన్ని అందజేస్తారు. జిల్లా సమాఖ్య వారు నామినీ కి డి.డి. రూపంలో అందజేస్తారు.

## ఉపకార వేతనాలు




6. సభ్యురాలి పిల్లలకి ఉపకార వేతనాలు అందించుట

- ఈ పథకంలోని సభ్యుల యొక్క ఇద్దరు పిల్లలు 9వ, 10వ, ఇంటర్, ఐ.టి.ఐ. చదువుతున్న పిల్లలకు ఒక్కొక్కరికి సంవత్సరానికి రూ.1200/- చొప్పున 6 నెలలకు ఒక సారి అందించడం జరుగుతుంది.
- అర్హత ఉన్న వారందరి నుండి స్టడీ సర్టి ఫికెట్లను, ధరఖాస్తులను స్లమ్ సమాఖ్య స్వీకరించి పట్టణ స్థాయిలో కమీషనర్ / టి.పి.ఆర్.ఓకు అందజేసినట్లైతే కమీషనర్ / టి.పి. ఆర్. ఓ వారి వివరాలను కంప్యూటర్‌లో నమోదు చేసి జిల్లా సమాఖ్యకు పంపిస్తుంది.
- జిల్లా సమాఖ్య అట్టి వివరాలను యల్.ఐ.సి. వారికి అందజేసి ఉపకార వేతనాలను స్లమ్ సమాఖ్యల ద్వారా లబ్ధిదారులకు అందేలా చూస్తుంది.

# 7. విధులు బాధ్యతలు

## 7.1 మహిళా సంఘాలు మరియు సమాఖ్యల పాత్ర

స్వయం సహాయక సంఘం:

- సంఘ సమావేశములో పథకము గురించి సభ్యులందరికీ అవగా హన కల్పించాలి.
- అర్హులైన సభ్యులందరిని పథకములో నమోదుచేసుకోనేలాగా అవగా హన పరచాలి.
- పథకనికి సంభందించిన ముఖ్యఅంశాలు మాత్రమే తెలియచేయాలి.
- పింఛన్ వాటా ధనము, సభ్యత్వ రుసుము మరియు సేవా రుసుము సంఘ నిధి నుండి చెల్లించుటకు సభ్యులందరీ ఆమోదము పొందిన తీర్మాణము ప్రతిని బ్యాంకుకు సమర్పించాలి.
- నమోదు సమయంలో సరి అయిన సమాచారము సంభందిత వ్యక్తులనుండి అందించే విషయములో మరియు అవగా హన విషయములో నమోదు టీంల కు సహకరించాలి.
- పథకమునకు సంబంధించిన కీలక పత్రాలను (ధృవ పత్రాలు, తీర్మానాలు,) భద్రపరచాలి.
- సభ్యుల ప్రయోజనాలకు సంబంధించిన అంశాలను ఎప్పటికప్పుడు స్లమ్ సమాఖ్యలో చర్చించి సమస్యను పరిష్కరించాలి.
- పింఛన్‌కు సంబంధించిన సమాచారాన్ని తెలిపే ఏ సర్క్యులర్ /లేఖ / కరపత్రాన్నైనా సభ్యులందరికి చదివి వినిపించాలి మరియు భద్రపరచాలి.
- ప్రతి సమావేశములోను తప్పని సరిగా ఫించన్ మరియు బీమా అంశాన్ని అజెండాలో చేర్చి, చర్చించాలి.
- సభ్యులు తెలియ చేసే సమాచారాన్ని స్లమ్ సమాఖ్యకు అందజేయాలి.
- ఇందులోని నియమ నిబంధనలను మినహా ఎలాంటి వ్యక్తిగత హామీలను ఇవ్వరాదు.

స్లమ్ సమాఖ్య:

- స్లమ్ సమాఖ్య స్థాయిలో అందరికి పింఛన్ పథకం గురించి అవగాహన కల్పించుటలో బాగంగా, గ్రామ ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలి.
- సభ్యులకి పూర్తి స్థాయి అవగాహన కల్పించడానికై ముందుగా వాల్ రైటింగ్స్, వాల్ పోస్టర్స్, కరపత్రాలు, వీడియో చిత్రాలను ప్రదర్శించడం తదితర పద్దతుల ద్వారా పూర్తి స్థాయి అవగాహన కల్పించాలి.

- అవగాహన, నమోదు కార్యక్రమమం చేయుటకు కనీసం 2 టీములను ఏర్పాటు చేసి, శిక్షణ ఇప్పించడం.
- అవగాహన, నమోదు, పరిశీలన, ప్రయోజనాలు అందించు అంశాలలో స్లమ్ సమాఖ్య పాలక వర్గం/పింఛను కమిటీ పూర్తి సహకారం అందించాలి.
- స్లమ్ సమాఖ్య సమావేశ అంజెండాలో ఒక అంశంగా చేర్చి ప్రతి నెల చర్చజరగాలి.
- ఈ పథకానికి సంఘంఅందించిన కీలక పత్రాలను, సమాచారాన్ని యం.యస్. ఆఫీసులో భద్రపరచాలి.
- ఈ పథకానికి సంభందించిన వివరాలను మాస నివేదికలలో పొందపరచాలి.

<u>మునిసిపాలిటి :</u>

- పట్టణస్థాయి సమావేశం ఏర్పాటు చేసి మున్సిపల్ ఛైర్‌పర్సన్ మరియు కౌన్సిలర్స్, స్లమ్ సమాఖ్య ప్రతి నిధులకు పింఛన్ పథకం పట్ల అవగాహన కల్పించాలి.
- పట్టణ పరిధిలోని సంఘాలు ఉన్న గుర్తించిన బ్యాంకు బ్రాంచిలలో అభయహస్తం పింఛన్ ఖాతా అనే పేరు మీద అకౌంట్ ఓపెన్ చేయాలి.
- పట్టణ పరిధిలోని, స్లమ్ సమాఖ్యలలో / సంఘాలలో జరుగుచున్న నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించాలి.
- పట్టణ పరిధిలోని  అన్ని స్లమ్ సమాఖ్యలు మరియు సంఘాలనుండి నమోదు అయిన సభ్యుల వివరాలు సేకరించి కంప్యూటరీకరణ చేయించాలి.
- సేకరించిన సమాచారాన్ని స్లమ్ సమాఖ్యలు మరియు సంఘాల ద్వారా పున: పరిశీలన చేయించాలి.  మూడవ స్థాయి పరిశీలనా బృందంచే (కమ్యూనిటి ఆర్గనైజర్‌తో)ధృవీకరణ చేయించాలి.
- బ్యాంకు బ్రాంచిలో వసులు అయిన పింఛన్ వాటా దనం, మరియు సర్వీసు చార్జిలు వివరాలను, పరిశీలించి సంబందిత కౌంటర్ ఫైల్స రికార్డులలో భద్రపరచాలి.
- పింఛను వాటా ధనం మొత్తంను **SERP** అకౌంట్‌కు తీర్మాణం ద్వారా బదిలీ చేయాలి.
- నమోదు అయిన సభ్యుల వివరాలను కప్యూటరీకరణకై కంప్యూటర్ సెంటర్‌కు సకాలంలో అందించి తగు నివేదికలు పొందాలి.

- సర్వీస్ చార్జి అభయహస్తం అకౌంట్లో భద్రపరచి జిల్లా పి.డి., మెప్మా సూచనల మేరకు వినియోగించాలి.
- ఈ పథకం నిమిత్తం అయిన ఖర్చులకు సంబంధించి ప్రత్యేక రికార్డులు నిర్వహించాలి.
- నమోదు మరియు వాటాధనం చెల్లింపు కార్యక్రమంలో భాగంగా సంఘాలకు/సభ్యులకు నోటీసులు జారీ చేయాలి.
- స్లమ్ సమాఖ్యలకు మరియు సంఘాలకు తగు సలహాలను సూచనలను ఇస్తూ సమీక్షించాలి.

జిల్లా ప్రాజెక్ట్ అధికారి ( ఐ.కె.పి. అర్బన్)

- అన్ని పట్టణాల ప్రతినిధులకు, సంబందిత సిబ్బందికి పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలి.
- ఈ పథకం నమోదు కార్యక్రమంలో భాగంగా ప్రచార సామాగ్రిని శిక్షణా సామాగ్రిని నమోదు పత్రాలను సకాలంలో అన్ని పట్టణాలకు సరఫరా చేయాలి.
- జిల్లా స్థాయిలో సమీక్ష సమావేశాలు నిర్వహించి, కార్యక్రమం పూర్తిస్థాయిలో అనుకున్న సమాయానికి పూర్తిచేయుటకు చర్యలు చేపట్టాలి.
- ఈ పథకం సక్రమముగా అమలు అయ్యేలాగ యం.యస్. కు **SERP** హైదరాబాద్ వారికి వివరించాలి.
- స్లమ్ సమాఖ్య స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఈ పథకం అమలుకై ప్రత్యేక కమిటీలు ఏర్పాటు చేయాలి.
- సంఘ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు జరిగే సమావేశాలలో ఈ పథకం గూర్చి తప్పనిసరిగా అజెండాలో చేర్చి చర్చించాలి.
- జిల్లాలోని ఐ.బి. స్పెషలిస్ట్, మైక్రో ఫైనాన్స్ స్పెషలిస్ట్‌ల ద్వారా ఈ పథకాన్ని సమీక్షించడం జరుగుతుంది.
    - **SERP** నుండి వచ్చిన సూచనలను ఎప్పటికప్పుడు అన్నిస్థాయిలో ఉన్న సిబ్బంది **CB**లకు అందించడం.
    - పథకం అమలులో సిబ్బందిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ వివరాలను పరిశీలించి దృ వీకరించాలి. వారికి తగిన సూచనలు, సలహాలు అందించాలి.
    - జిల్లా స్థాయిలో ట్రేయినింగ్ కార్యక్రమాలు, సమావేశాలు జరిపించాలి.

- ఈ పథకానికి సంబంధించిన శిక్షణ మరియు ప్రచార సామాగ్రిని సకాలంలో అందించాలి.
- జిల్లా సమాచారాన్ని ఎప్పటికప్పుడు ఖిఉఖ్మ కు అందించాలి.

## 7.2 నోడల్ అమలు ఎజెన్సీ

- రాష్ట్ర స్థాయిలో అభయ హస్తం పింఛన్ పథకం అమలు చేయుటకు గ్రామీణ పేదరిక నిర్మూలనా సంస్థను (సెర్ప్)ను నోడల్ అమలు ఏజెన్సీగా గుర్తించడం జరిగింది.
- ఈ సంస్థ రాష్ట్ర స్థాయిలో అభయ హస్తం పింఛన్ పథకానికై ప్రత్యేక ఖాతాను ఏర్పాటు చేసి మండల సమాఖ్యల నుండి సభ్యుల వివరాలను మరియు వాటా ధనం నిధులను సేకరించి జీవిత భీమా సంస్థకు అందజేస్తుంది.
- రాష్ట్ర స్థాయిలో అభయ హస్తం పింఛన్ పథకానికై ప్రత్యేక విభాగమును ఏర్పాటు చేసి అమలు మరియు పర్యవేక్షణ బాధ్యతలను నిర్వహిస్తుంది.
- ఈ పథకానికి సంబంధించిన లావా దేవీలను ప్రతి సంవత్సరం ఆడిట్ చేయిస్తుంది.
- ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తగు సమాచారాన్ని అందజేస్తుంది.

## 7.3 ఫండ్ మేనేజర్

- ఈ పథకానికి సంబంధించి భారత జీవిత భీమా సంస్థ ఫండ్ మేనేజర్‌గా వ్యవహరిస్తుంది.
- సెర్ప్ సమన్వయంతో ఈ పథక ప్రయోజనాలను లబ్ధిదారులకు అందజేస్తుంది.
- ఈ పథకంలో ప్రతి సభ్యురాలికి ప్రతి సంవత్సరం వాటాధనం చెల్లించిన నివేదికను అందజేస్తుంది.

## 7.4 సలహాదారు మండలి (అడ్వయిసరీ బోర్డు)

- ఈ మండలిలో సంబందిత విభాగాల ప్రతినిధులు, జిల్లా సమాఖ్య ప్రతినిదులు సభ్యులుగా ఉంటారు.
- ఈ పథకానికి సంబందించిన సభ్యుల వ్యథలు, వివాదాలను పరిశీలించి పరిష్కరిస్తుంది.
- ఈ పథకం మరింత మెరుగ్గా కొనసాగే విధంగా సలహాలు సూచనలు జారీ చేస్తుంది.

# 8. సమాచార నిర్వహణ (**MIS**)

1) మాస నివేదికలు: అభయ హస్తం పింఛను పథకం ను ఒక అంశంగా పెట్టాలి.

2) అన్ని స్థాయిలో జరుగు సమావేశాలలో అజెండాగా చేర్చి ఈ పథకం అమలుపై సమీక్ష జరగాలి.

3) సిబ్బంది సమర్పించే నెలవారి ప్రగతి నివేదికలో అంశాన్ని చేర్చాలి.

4) ప్రతినెల జిల్లా స్థాయిలో సమీక్షించి, నివేదిక తయారు చేసి **SERP** హైదరాబాద్ వారికి పంపించి.

5) **SERP** నుండి వచ్చిన సమాచారాన్ని జిల్లా స్థాయినుండి పట్టణ స్థాయికి పట్టణ స్థాయి నుండి స్లమ్ స్థాయికి, స్లమ్ స్థాయి నుండి సంఘాలకు మరియు సభ్యులకు అందేలా చూడాలి.

6) పట్టణ స్థాయిలో ధృవీకరించి, నమోదు కాబడిన సంఘాల వివరాలను ఆన్‌లైన్‌లో ఉండాలి.

7) నమోదు కాబడిన సంఘ సభ్యులలో పింఛను వాటా దనం చెల్లింపు వివరాలు అర్హులయిన సభ్యులకు పింఛన్ మంజూరు వివరాలు, మరణించిన వారికి సంబంధించి భీమా క్లేయిమ్ వివరాలు, చెల్లించిన పింఛన్ వాటా ధనం మరియు ప్రభుత్వ వాటా మరియు వడ్డీ వివరాలు అన్ని నెలల్లో అందాలి.

8) అర్హులయిన పిల్లలకు స్కాలర్ షిప్స్ వివరాలు. వాటి ప్రోగ్రెస్ అన్ని నెలల్లో ఉండాలి.

సందేహాలు సలహాలు

1) గరిష్ట వయోపరిమితి ఈ పథక ప్రారంభ సంవత్సరం మాత్రం లేదు.
2) సెర్ప్ లేదా మెప్మా ఆమోదించి అందించిన ఐ.కె.పి. గ్రూపులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది.
3) తెల్ల రేషన్ కార్డు ప్రాతిపదికను మాత్రమే నమోదు చేయాలి.
4) **SHG** లో క్రొత్తగా చేరే వాళ్ళకి ఒక సంవత్సరము తరువాత ఈ పథకం వర్థిస్తుంది.
5) 01.06.2009 నాటికి కనీసం ఒక సంవత్సరం నుంచి గ్రూపు సభ్యురాలై ఉండాలి.
6) 18-40 సంవత్సరాల మధ్య వయస్సుగల వారికి ఎక్కువగా సందేహాలు వచ్చు చున్నవి వారికి పథకం యొక్క అదనపు ప్రయోజనాలు కోసం ఎక్కువగా చెప్పవలెను.

## 9. అనుభవాల విశ్లేషణ (**Case Study**)

సమస్య:- రంగాపురంలో మల్లమ్మ కుటుంబం కూడా పేదరాలైన కవాలి పని చేసుకుంటూ చాలి చాలని సంపాదనతో తన ఇద్దరి కూతుళ్ళను అతి కష్టంగా పెంచేది కాని దురదృష్ట వశాత్తు అవేద ప్రవరోదంలో మరణించింది. దానితో ఆపిల్లలు ఆనాథలయ్యారు. ఆమె తదనంతరం వారికి ఎటువంటి ఆస్తిపాస్తులు లేక పోవడం వల్ల బంధం మిత్రులు ఏవ్వరూ వారిని ఆదరించలేదు. అందువల్ల పిల్లలు బ్రతకడానికై బాల కార్మకులుగా మారి చదువుకు దూరమైనారు.

పరిష్కారం:- కాని అదే మల్లమ్మ సంఘంలో అభయ హస్తం పథకంలో రోజుకోక రూపాయి ఆదనంగా దాచుకుంటే – ప్రభుత్వం కూడా రోజుకొక రూపాయి జమ చేసి వడ్డీతో సహ మొత్తం రూపాయిలను ఆమె నామినీ దారులైన పిల్లలకు అందజేయడం జరుగుతుంది. అంతే కాక ఇన్సూరెన్స్ ద్వారా వచ్చిన మొత్తం రూపాయలు కూడా కలిపి పిల్లలకు అందించడం వల్ల వారికి ఆర్థిక పరమైన భద్రత దాని ద్వారా సమాజంలో ఆదరణ లభిస్తుంది.

సమస్యః- తిమ్మాపూర్ గ్రామంలోని మదునమ్మ అనే మహిళ కడు పేదరాలైన వితంతువు కష్టపడే శక్తి ఉన్నంత వరకు కూలీ చేస్తూ పిల్లలకు భర్తకు సేవ చేస్తూ జీవించింది. గ్రామంలో ప్రతి ఒక్కరికి తనకు వీలైనంత సహాయం చేస్తూ ఉండేది. కాని వయస్సు పైబడి సంపాదించే శక్తి కోల్పోయే సరికి కొడుకులు కోడళ్ళు ఆమెను భారంగా చులకనగా చూడడం వల్ల మానసికంగా కృంగి పోయి ఒకరి దయా దాక్షిణ్యాల మీద ఆదారపడుతూ వారు ఒక ముద్ద అన్నం పెడితే తినేది లేక పోతే పస్తులతో గడిపేది.

పరిష్కారంః- కాని ఆమే సంపాయించే వయస్సులోనే సంఘం ద్వారా అభయ హస్తం పింఛన్ పథకంలో చేరి రోజుకు ఒక రూపాయి దాచుకుంటే ప్రభుత్వం కూడా మరో రూపాయి కలిపి 60 సం.రాలు దాటిన తరువాత ప్రతి నెలా ప్రభుత్వ ఉద్యోగస్తుల మాదిరిగా కనీసం రూ.500/- నుండి రూ.2,200/- వరకు పొందే వీలుంది. తద్వారా ఆమెకు కుటుంబ సభ్యులలో ఆదరణ బంధుమిత్రులలో గుర్తింపు కలిగి ఆమె గౌరవంగా బ్రతుకుతుంది. ఒకరిని చేయి చాచి అడిగే పరిస్థితి ఉండదు. వృద్ధాప్యం అంటే భయం ఉండదు భరోసా ఉంటుంది.

# 10.సందేహాలు సమాధానాలు

| | | |
|---|---|---|
| 1. భాగస్వామ్య పింఛన్ పథకం అంటే ఏమిటి ? | | వృద్ధాప్యంలో ఆసరాగా ఉండటానికి సంపాదించే వయస్సులో సభ్యురాలు దాచే ప్రతి రూపాయికి ప్రభుత్వం ఒక్కరూపాయి జమ చేసి వృద్ధాప్యంలో కనీసం రూ.500/-లకు తగ్గకుండా పింఛన్ ఇవ్వడాన్ని ఈ పథకం. |
| 2. దీనిలో అదనపు ప్రయోజనాలు ఏమిటి? | | ఉపకార వేతనాలు, భీమా ప్రయోజనాలు. |
| 3. ఈ పింఛన్ పథకం ఉద్దేశ్యం ఏమిటి? | | కుటుంబంలో ఆధరణ కరువై నిరాశా నిస్పృహలకు లోనైన వృద్ధులకు సమాజంలో భవిష్యత్తుకు భరోసా, మనోధైర్యాన్ని ఇస్తూ ఉద్యోగస్తులవలె ఈ పింఛన్ ద్వారా సాశ్వత సహకారం తగు గౌరవం అందించాలి. మహిళలకు సమగ్ర భద్రత కల్పించడం. |
| 4. పథకంలో చేరడానికి అర్హతలు ఏమిటి? | | సంఘ సభ్యురాలిగా 01-12-08 నాటికి కనీసం సంవత్సర అనుభవం, తప్పనిసరిగా 18 సం. నుండి 60సం. లోపు వయస్సు కలిగి తెల్ల రేషన్ కార్డు కలవారు. |
| 5. వాటా ధనం అంటే ఏమిటి? | | ఈ పథకంలో సభ్యురాలు చెల్లించే రూపాయిని వాటా ధనం అంటారు. |
| 6. సహ వాటా ధనం అంటే ఏమిటి? | | సభ్యురాలి పేరా ప్రభుత్వం జమ చేసే రూపాయిని సహ వాటా ధనం అంటారు. |
| 7. వాటా ధనం ఎంత చెల్లించాలి? | | కనీసం రోజుకు ఒక రూపాయి చొప్పున సంవత్సరానికి రూ.365/-లు తప్పని సరిగా చెల్లించాలి. సభ్యురాలి శక్తిని |

| | | |
|---|---|---|
| | | అనుసరించి ఎక్కువ కూడా జమ చేసుకోవచ్చు. |
| 8. ఎప్పుడు? ఎవరికి వాటాధనం చెల్లించాలి? | | మొదటి సంవత్సరం మొత్తం వాటా ధనాన్ని ఎస్.హెచ్.జి ద్వారా నేరుగా అభయహస్తం అకౌంట్‌కు జమ చేయాలి. రెండవ సంవత్సరం నుండి ఎలా చెల్లించాలి అనే విషయమై తగు సూచనలు మెప్మా ద్వారా తదుపరి జారీచేయబడతాయి. |
| 9. ఈ ప్రభుత్వ వాటా ధనం ఎంత జమ చేస్తారు? | | సభ్యురాలి చెల్లింపు తరువాత రోజుకు ఒక రూపాయి చొప్పున సంవత్సరానికి రూ.365/- మాత్రం జమ చేస్తుంది. |
| 10. తెలుపు రేషన్ కార్డు లేని పేద వారు ఎలా చేరాలి? | | తెల్ల రేషన్ కార్డు పొందిన తరువాత నమోదు చేసుకోవాలి. |
| 11. వయసు దృవీకరణలో పుట్టిన తేది లేక పోతే ఎలా నిర్ధారించాలి? | | రేషన్ కార్డు కాని ఓటర్ కార్డు కాని జారీ అయిన తేదీని పుట్టిన తేదీగా నమోదు చేయాలి. (నెల, మాసము మాత్రమే) |
| 12. సభ్యురాలు శాశ్వతంగా వలస వెళ్తే ఈ పథకంలో కొనసాగే వీలుందా? | | వలస వెళ్లిన చోట అక్కడి మరో సంఘంలో సభ్యురాలి కోడు ఆదారంగా కొన సాగించవచ్చు. |
| 13. సభ్యురాలు తాత్కాలికంగా వలస వెళితే వాటా ధనం చెల్లింపు ఎలా? | | సభ్యురాలు సంవత్సర వాటా ధనం ముందుగా సంఘముకు జమ చేయాలి. సంఘం చెల్లించేలా చూడాలి. |
| 14. పింఛన్ ఎప్పుడు అందుతుంది/అందజేస్తారు? | | 60 సం.రాలు దాటిన వారికి ప్రతి సంవత్సరం ఎప్రిల్ నెల నుండి అందజేయడం జరుగుతుంది. |
| 15. పింఛన్ ను ఎంత చెల్లిస్తారు? | | సభ్యురాలు చెల్లించిన వాటా ధనం, చేరిన కాలంను |

| | | |
|---|---|---|
| | | అనుసరించి. రూ. 500/-లకు తగ్గకుండా రూ.2,200/- వరకు చెల్లిస్తారు. |
| 16. పింఛన్ ఎవరి ద్వారా చెల్లిస్తారు? | | సభ్యురాలు వ్యక్తిగత బ్యాంకు ఖాతా ద్వారా చెల్లిస్తారు. |
| 17. చిన్న వయసులో ఈ పథకంలో చేరితే చేకూరే లబ్ధి ఏమిటి? | | వీరికి జమ చేసే కాలము ఎక్కువ ఉన్నందున ప్రభుత్వ వాటా ధనం ఎక్కువ పొందుతారు. నిధి పెరుగుతుంది పింఛన్ ఎక్కువ అందుతుంది. భీమా ప్రయోజనాలు ఉపకార వేతనాలు కూడా పొందవచ్చు. |
| 18. సభ్యత్వ రుసుము ఎంత చెల్లించాలి? | | ఈ పథకంలో చేరడానికి మొదటి సంవత్సరంలో మాత్రం రూ.35/- చెల్లించాలి. |
| 19. సేవా రుసుము ఎంత? ఎన్ని సార్లు చెల్లించాలి? | | సేవా రుసుము రూ.10/- సభ్యురాలు చేరిన సంవత్సరం నుండి చెల్లించాలి. |
| 20. సేవా రుసుము ఎవరికి వర్తిస్తుంది? | | సభ్యులకి భీమా సేవలు అందిజేయడానికి జిల్లా / మండల సమాఖ్యలకు వర్తిస్తుంది. |
| 21. సభ్యత్వం రద్దు ఏ విధంగా జరుగుతుంది? | | రెండు సంవత్సరాల పాటు వాటా ధనం చెల్లించక పోతే సభ్యత్వం రద్దు అవుతుంది. |
| 22. వికలాంగుల సంఘంలో ఉన్న మొగ వారికి ఇది వర్తిస్తుందా? | | వర్తించదు. |
| 23. ఈ పథకంలో చేరడానికి నిర్ణీత గడువు ఉందా? | | ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నెలలో నమోదు కార్యక్రమం ఉంటుంది. 60 సంవత్సరాలు పైబడిన వారికి ఈ సంవత్సరం మాత్రమే అవకాశం ఉంది. |

| | | |
|---|---|---|
| **24.** సభ్యురాలు పింఛన్ పొందక మునుపే మరణిస్తే? చేకూరే లబ్ధి ఏమిటి? | | అంత వరకు ఆమె చెల్లించిన వాటా ధనం, ప్రభుత్వ జమ చేసిన వాటా ధనం, వాటి పై వడ్డీ మరియు భీమా మొత్తం కలిపి చెల్లించబడును. |
| **25.** ఈ పథకంలో సభ్యురాలు తన అత్యవసరానికి డబ్బు వాడుకొనే వీలుందా? | | వీలు లేదు. |
| **26.** ఉపకార వేతనాలు ఎవరికి అందజేస్తారు? ఎంత అందజేస్తారు? ఎంతకాలం అందజేస్తారు? | | సభ్యుల యొక్క ఇద్దరి పిల్లలు 9వ తరగతి నుండి. 10వ, ఇంటరు, ఐ.టి.ఐ. చదువు తున్నంత వరకు ఒకొక్కరికి సంవత్సరమునకు రూ.1200/- చొప్పున అందజేస్తారు. ఇతర ఇన్సూరెన్స్‌లలో ఉపకార వేతనాలు పొందుతున్న వారికి వర్తించవు. |
| **27.** సభ్యత్వం ఏ విధంగా నిర్ధారించాలి? | | సభ్యురాలి యొక్క సంఘం రికార్డుల ద్వారా నిర్ధారించాలి. |
| **28.** వయస్సును ఏ విధంగా నిర్ధారించాలి? | | రేషన్ కార్డు లేదా ఓటరు కార్డు జారీ చేసిన తేదీకి ఉన్న వయస్సు ప్రస్తుత తేదీకి కలిపి లెక్కించాలి. |
| **29.** సభ్యురాలి పేరును ఏ రికార్డు ఆధారంగా నమోదు చేయాలి? | | సభ్యురాలు అందించిన వయస్సు ధృవీకరణ పత్రములోని పేరు ఆధారంగా నమోదు చేయాలి. |
| **30.** ప్రభుత్వ ఉద్యోగ పింఛన్‌లు అందుకొనే వారు అర్హులా? | | అర్హులు కారు. |
| **31.** సభ్యురాలికి సంఘంలో అనుభవాన్ని ఏ తేదివరకు లెక్కించాలి? | | 01.12.2008 వ తేదీ నాటికి సంఘంలో కనీసం సంవత్సరం అనుభవం కలిగి ఉండాలి. |
| **32.** నమోదులో జత చేయవలసిన పత్రాలు | | సభ్యులు భరించాలి. |

| | | |
|---|---|---|
| మరియు సభ్యురాలి ఫోటో ఖర్చులు ఎవరు భరించాలి? | | |
| 33. సభ్యురాలు దరఖాస్తుతో పాటుగా ఏ ఏ పత్రాలు జత చేయాలి? | | 1. వయస్సు ధృవీకరణ పత్రం.<br>2. తెల్ల రేషన్ కార్డు<br>3. సంఘంలో తన అనుభవాన్ని సూచించే తీర్మాణం. |
| 34. స్లమ్ సమాఖ్య / సంఘం ఏ పత్రాలను పరిశీలించి ధృవీకరించాలి? | | సభ్యులు సమర్పించిన ధరఖాస్తులను సంఘం తీర్మానాలను పరిశీలించి ధృవీకరించాలి. |
| 35. పట్టణ సిబ్బంది ఏ పత్రాలను కంప్యూటరీకరణ చేయాలి? | | సభ్యులు సమర్పించిన ధరఖాస్తులను బ్యాంకు రశీదు ఆధారంగా సభ్యుల వాటా ధనం చెల్లింపులను కంప్యూటరీకరణ చేయాలి. |
| 36. పట్టణ సిబ్బంది వాటాధనం చెల్లింపును ఏ విధంగా పరిశీలించాలి? | | సభ్యుల యొక్క నమోదు వివరాల ఆధారంగా వారి చెల్లింపు వివరాలను పరిశీలించాలి. |
| 37. పట్టణ సిబ్బంది సభ్యుల వివరాలను – చెల్లింపు నిధులను ఎవరికి అందించాలి? | | సభ్యుల యొక్క నమోదు వివరాలను, వాటా ధనం మొత్తాన్ని సెర్ప్ పింఛన్ ఖాతాకు అందించాలి. ముందుగా మెప్మా అనుమతి పొందాలి. |
| 38. పింఛన్ పొందడానికి కనీస వాటా ధనము ఎంత? | | పించను పొందడానికి సభ్యురాలు కనీసం రూ.3650/–లను చెల్లించాలి. |
| 39. 51 సం. వయసు 60 సం.ల వారల మొత్తం ఎంత వాటా ధనము చెల్లించాలి? | | ప్రతి సం.రం రూపాయలు 365/– చెల్లిస్తూ మిగులు మొత్తం తగు వాయిదాలలో చెల్లించాలి. |
| 40. వ్యక్తిగత ఖాతా ప్రారంభించడానికి అదనంగా | | చెల్లించనవసరము లేదు. |

| | | |
|---|---|---|
| చెల్లించ వలెనా? | | |
| **41.** వ్యక్తిగత ఖాతా ఎప్పుడు ప్రారంబించాలి? ఇ.జి.యస్. వ్యక్తిగత ఖాతాను వినియోగించు కోవచ్చా? | | పించన్ అందుకునే సమయంలో ప్రారంభించాలి. ఇ.జి.యస్. బ్యాంకు ఖాతాను వినియోగించుకోవచ్చు. |
| **42.** భీమా ప్రయోజనాలు ఎంత వయసు వరకు వర్తిస్తాయి? | | 59 సంవత్సరాల వయస్సు వరకే వర్తిస్థాయి. |
| **43.** ఈ పథకంలో చేరిన తర్వాత కూడా జనశ్రీలో చెల్లించాలా? | | అవసరం లేదు. |
| **44.** సంఘం నుండి తొలగించిన వారు అర్హులా? | | అర్హురాలు కారు. |
| **45.** పట్టణ ప్రాంతాల్లో ఈ పథకం ఎలా అమలు చేస్తారు.? | | పట్టణ ఇందిరా క్రాంతి పథం ఆధ్వర్యంలో అమలు చేస్తారు. |
| **46.** నమోదు ఎక్కడ చేసుకోవాలి ? | | సభ్యులు తమ సంఘం తీర్మాణం ద్వారా నమోదు పత్రాలలో నమోదు చేసుకోవాలి. |
| **47.** ఎవరు నమోదు చేస్తారు? | | నమోదు బృంద సభ్యులు. |
| **48.** నమోదు బృంద సభ్యులు ఎవరు? | | స్లమ్ సమాఖ్యలో ఉన్న **CRP** లు మరియు చదువు కలిగి చురుగ్గా ఉన్న సభ్యులను నమోదు బృందాలుగా ఎర్పడతారు. |
| **49.** నమోదు బృందంలో ఎంత మంది? గ్రా. కి ఎన్ని టీమ్‌లు? | | టీమ్‌లో ఇద్దరు. ప్రతి గ్రా.కి రెండు టీములు కేటాయించాలి. 30 కన్నా ఎక్కువ **SHG**లు ఉన్నట్టయితే ప్రతి 10 **SHG**లకు అదనంగా ఒక టీంను ఏర్పాటు |

| | | |
|---|---|---|
| | | చేయాలి. |
| 50. నమోదులో అర్హతలు తప్పు దొర్లితే ఏమి చేస్తారు? | | తప్పులను సరిదిద్దుటకు కంప్యూటరీకరణ తర్వాత సభ్యుల వివరాల పట్టికను సంఘం వారికి అందజేస్తారు. సభ్యులు తమ వివరాలను సరిచేసి ఇవ్వాలి. |
| 51. తటస్థ పరిశీలన బృందం (సి. ఓ.) ఏమి చేస్తుంది? | | కంప్యూటరీకరణ తర్వాత నమోదు సభ్యుల యొక్క అర్హతలను పరిశీలించి దృవీకరిస్తుంది. తప్పుగా నమోదు అయితే సరిచేస్తుంది. |
| 52. తటస్థ పరిశీలన బృందం సభ్యులు ఎవరు? | | ఐ.కె.పి.లో పనిచేస్తున్న కమ్యూనిటీ ఆర్గనైజర్ |
| 53. వాటా ధనం సంఘం ఎపుడు చెల్లించాలి? ఎక్కడ చెల్లించాలి? | | మున్సిపల్ కమీషనర్ నుంచి డిమాండ్ నోటీసు అందిన తర్వాత దానిని ఆమోదించి, అనుసరించి అభయహస్తం ఖాతాలో (బదిలీ లేదా జమ చేయాలి) చెల్లించాలి. |
| 54. పట్టణ అభయ హస్తం ఖాతా ఏ బ్యాంక్‌లో తెరవాలి? | | ఆంధ్రా బ్యాంక్‌లో మాత్రమే జమచేయాలి. |
| 55. ఎన్ని ఖాతాలు తెరవాలి? | | ఒకటే బ్యాంకులో అభయహస్తం ఖాతా తెరవాలి. |
| 56. ఇతర బ్యాంకులలోఉన్న **SHG** లు వాటాదనం ఎక్కడ చెల్లించాలి? | | ఇతర బ్యాంకులలో కల **SHG** లు తమకు వీలును బట్టి పే ఆర్డర్ ద్వారా గానీ పేయిన్ స్లిప్ ద్వారా గాని అభయ హస్తం అకౌంట్‌కి జమ చేయాలి (డిమాండ్ నోటీసు సూచన మేరకు) |
| 57. డిమాండ్ నోటీసు ఆమోదించి సంఘం తిరిగి పంపించకపోతే ఎం జరుగుతుంది? | | గడువు ఇవ్వబడుతుంది. తర్వాత కూడ సమర్పించక పోతే సభ్యత్వం పొందే వీలుండదు. |

| | | |
|---|---|---|
| **58.** వాటా ధనం గడువులోగా సంఘం చెల్లించక పోతె తర్వాత సం॥రం చెల్లించవచ్చా? | | మొదటి సంవత్సరం గడువులోగా చెల్లించక పోతే నమోదు రద్దవుతుంది. కనుక తర్వాత సంవత్సరం మరల నమోదు చేసికొని చెల్లించవచ్చు. |
| **59.** సభ్యులకు తమ వాటా ధనం వివరాలు తెలియజేస్తారా? | | ప్రతి సంవత్సరం స్లమ్ సమాఖ్య ద్వారా సంఘంకు నివేదిక అందజేస్తారు. |
| **60.** సభ్యులు వాటా ధనం చెల్లింస్తూ మధ్యలో మరణించినట్టయితే ఎప్పుడు, ఎవరికి తెలియజేయాలి? | | వెంటనే ఆమే సంబంధిత పత్రాలు అందజేస్తే ప్రయోజనాలు త్వరగా అందించడం జరుగుతుంది. |
| **61.** ఈ పథకం అమలుకు బాధ్యులు ఎవరు? | | రాష్ట్ర స్థాయిలో నోడల్ అమలు ఏజెన్సీగా **SERP** వ్యవహరిస్తుంది. జిల్లా స్థాయిలో ఐ.కె.పి., పి.డి. అర్బన్, పట్టణ స్థాయిలో మున్సిపల్ కమీషనర్ బాధ్యత వహించడం జరుగుతుంది. |
| **62.** డిమాండ్ నోటీసు ఎప్పుడు అందుతుంది? | | మూడవ స్థాయి పరిశీలన (సి. ఓ.) బృందం ద్వారా నమోదైనా సభ్యుల అందరి అర్హతల ధృవీకరణ పూర్తి అయిన వెంటనే కమీషనర్ ద్వారా డిమాండ్ నోటిసు అందజేస్తుంది. ఏ ఒక్క సభ్యురాలైయిన అర్హతలను సమర్పించక పోతే పెండిగ్‌లో ఉన్నట్టుగా పరిగణించ బడుతుంది. ఆసంఘానికి డిమాండ్ నోటిసు అందదు. |
| **63.** డిమాండ్ నోటిసు అందని సంఘాలు ఏమి చేయాలి? | | మూడవ స్థాయి పరిశీలన అనంతరం మున్సిపల్‌కమీషనర్ నోటీసు జారి చేస్తారు. దానిలో సూచించిన సభ్యుల అర్హతలను గడువులోగా సమర్పించాలి. లేనిచో గడువు అనంతరం అర్హతలు ఉన్న సభ్యులను మాత్రమేసూచిస్తూ |

| | | |
|---|---|---|
| | | సంఘానికి డిమాండ్ నోటీసు జారీ అవుతుంది. |
| 64. కంప్యూటరీకరణ ఎవరి ద్వారా జరుగుతుంది? ఎక్కడ జరుగుతుంది? | | పట్టణస్థాయిలో ఐ.కె.పి. అర్బన్, పి.డి. ద్వారా నియమించబడిన ప్రత్యేక ఏజెన్సీద్వారా కంప్యూటరీకరణ జరుగుతుంది. |
| 65. ఈ పథకంలో సభ్యులందరికి గుర్తింపు లేదా సభ్యత్వ పత్రము అందుతుందా? | | 2009 నవంబర్ 1వ తేది వరకు అభయ హస్తం వాటా దారులందరికి పాలసీ పత్రము అందజేయడం జరుగుతుంది. |

## సూచిక –1 శ్రేణుల వారిగా నెల పింఛన్ లెక్కింపు

| వయస్సు | 60 సంవత్సరాల కు సభ్యుల పింఛన్ నిధి | పింఛన్ నిధి ద్వారా నెలవారి ఆదాయం |
|---|---|---|
| 18 | **Rs. 262,959** | **Rs. 2,118** |
| 19 | **Rs. 240,977** | **Rs. 1,941** |
| 20 | **Rs. 220,780** | **Rs. 1,779** |
| 21 | **Rs. 202,223** | **Rs. 1,629** |
| 22 | **Rs. 185,173** | **Rs. 1,492** |
| 23 | **Rs. 169,508** | **Rs. 1,366** |
| 24 | **Rs. 155,115** | **Rs. 1,250** |
| 25 | **Rs. 141,891** | **Rs. 1,143** |
| 26 | **Rs. 129,741** | **Rs. 1,045** |
| 27 | **Rs. 118,578** | **Rs. 955** |
| 28 | **Rs. 108,321** | **Rs. 873** |
| 29 | **Rs. 98,897** | **Rs. 797** |
| 30 | **Rs. 90,239** | **Rs. 727** |
| 31 | **Rs. 82,283** | **Rs. 663** |
| 32 | **Rs. 74,974** | **Rs. 640** |
| 33 | **Rs. 68,259** | **Rs. 635** |
| 34 | **Rs. 62,088** | **Rs. 630** |
| 35 | **Rs. 56,419** | **Rs. 625** |
| 36 | **Rs. 51,210** | **Rs. 620** |
| 37 | **Rs. 46,425** | **Rs. 615** |
| 38 | **Rs. 42,028** | **Rs. 610** |
| 39 | **Rs. 37,988** | **Rs. 605** |
| 40 | **Rs. 34,276** | **Rs. 600** |
| 41 | **Rs. 30,866** | **Rs. 595** |
| 42 | **Rs. 27,732** | **Rs. 590** |
| 43 | **Rs. 24,853** | **Rs. 585** |
| 44 | **Rs. 22,208** | **Rs. 580** |
| 45 | **Rs. 19,778** | **Rs. 575** |
| 46 | **Rs. 17,545** | **Rs. 570** |
| 47 | **Rs. 15,493** | **Rs. 565** |
| 48 | **Rs. 13,608** | **Rs. 560** |
| 49 | **Rs. 11,876** | **Rs. 555** |
| 50 | **Rs. 10,285** | **Rs. 550** |
| 51 | **Rs. 9,188** | **Rs. 545** |
| 52 | **Rs. 8,210** | **Rs. 540** |
| 53 | **Rs. 7,340** | **Rs. 535** |
| 54 | **Rs. 6,571** | **Rs. 530** |
| 55 | **Rs. 5,895** | **Rs. 525** |
| 56 | **Rs. 5,302** | **Rs. 520** |
| 57 | **Rs. 4,788** | **Rs. 515** |
| 58 | **Rs. 4,345** | **Rs. 510** |
| 59 | **Rs. 3,967** | **Rs. 505** |

గమనిక :– 1. అన్ని అంకెలు రూపాయలలో పేర్కొనడం జరిగింది. 2. సభ్యురాలు మరణిస్తే నికర నిధి మొత్తం నామినీకి అందించబడుతుంది. 3. 60 సంవత్సరాలు దాటిన తరువాత సభ్యత్వం తీసుకున్న వారికి రూ.500/– పింఛన్ గా అందుతుంది. 4. పైన పేర్కొన్న విలువలు అన్నియు ప్రస్తుత అంచనా మాత్రమే.

## సూచిక -2, సభ్యురాలు మరణించినచో నామినీకి అందిచే మొత్తం

| వాటా ధనం చెల్లించే సంవత్సరాలు | నామినీకి చెల్లించే నిధి | భీమా సొమ్ము | మొత్తం సొమ్ము |
|---|---|---|---|
| 1 | **Rs. 682** | **Rs. 30,000** | **Rs. 30,682** |
| 2 | **Rs. 1,425** | **Rs. 30,000** | **Rs. 31,425** |
| 3 | **Rs. 2,233** | **Rs. 30,000** | **Rs. 32,233** |
| 4 | **Rs. 3,112** | **Rs. 30,000** | **Rs. 33,112** |
| 5 | **Rs. 4,070** | **Rs. 30,000** | **Rs. 34,070** |
| 6 | **Rs. 5,111** | **Rs. 30,000** | **Rs. 35,111** |
| 7 | **Rs. 6,245** | **Rs. 30,000** | **Rs. 36,245** |
| 8 | **Rs. 7,480** | **Rs. 30,000** | **Rs. 37,480** |
| 9 | **Rs. 8,823** | **Rs. 30,000** | **Rs. 38,823** |
| 10 | **Rs. 10,285** | **Rs. 30,000** | **Rs. 40,285** |
| 11 | **Rs. 11,876** | **Rs. 30,000** | **Rs. 41,876** |
| 12 | **Rs. 13,608** | **Rs. 30,000** | **Rs. 43,608** |
| 13 | **Rs. 15,493** | **Rs. 30,000** | **Rs. 45,493** |
| 14 | **Rs. 17,545** | **Rs. 30,000** | **Rs. 47,545** |
| 15 | **Rs. 19,778** | **Rs. 30,000** | **Rs. 49,778** |
| 16 | **Rs. 22,208** | **Rs. 30,000** | **Rs. 52,208** |
| 17 | **Rs. 24,853** | **Rs. 30,000** | **Rs. 54,853** |
| 18 | **Rs. 27,732** | **Rs. 30,000** | **Rs. 57,732** |
| 19 | **Rs. 30,866** | **Rs. 30,000** | **Rs. 60,866** |
| 20 | **Rs. 34,276** | **Rs. 30,000** | **Rs. 64,276** |
| 21 | **Rs. 37,988** | **Rs. 30,000** | **Rs. 67,988** |
| 22 | **Rs. 42,028** | **Rs. 30,000** | **Rs. 72,028** |
| 23 | **Rs. 46,425** | **Rs. 30,000** | **Rs. 76,425** |
| 24 | **Rs. 51,210** | **Rs. 30,000** | **Rs. 81,210** |
| 25 | **Rs. 56,419** | **Rs. 30,000** | **Rs. 86,419** |
| 26 | **Rs. 62,088** | **Rs. 30,000** | **Rs. 92,088** |
| 27 | **Rs. 68,259** | **Rs. 30,000** | **Rs. 98,259** |
| 28 | **Rs. 74,974** | **Rs. 30,000** | **Rs. 104,974** |
| 29 | **Rs. 82,283** | **Rs. 30,000** | **Rs. 112,283** |
| 30 | **Rs. 90,239** | **Rs. 30,000** | **Rs. 120,239** |
| 31 | **Rs. 98,897** | **Rs. 30,000** | **Rs. 128,897** |
| 32 | **Rs. 108,321** | **Rs. 30,000** | **Rs. 138,321** |
| 33 | **Rs. 118,578** | **Rs. 30,000** | **Rs. 148,578** |
| 34 | **Rs. 129,741** | **Rs. 30,000** | **Rs. 159,741** |
| 35 | **Rs. 141,891** | **Rs. 30,000** | **Rs. 171,891** |
| 36 | **Rs. 155,115** | **Rs. 30,000** | **Rs. 185,115** |
| 37 | **Rs. 169,508** | **Rs. 30,000** | **Rs. 199,508** |
| 38 | **Rs. 185,173** | **Rs. 30,000** | **Rs. 215,173** |
| 39 | **Rs. 202,223** | **Rs. 30,000** | **Rs. 232,223** |
| 40 | **Rs. 220,780** | **Rs. 30,000** | **Rs. 250,780** |

గమనిక : సభ్యురాలు వాటాధనం చెల్లించు కాలంలో మరణించినట్లైతే ఆరోజు వరకు ఆమె పేరున జమ అయిన నిఖర కార్పస్ మొత్తాన్ని నామినీకి అందించడం జరుగుతుంది.

పైన పేర్కొన్న విలువలు అన్నియు ప్రస్తుత అంచనా మాత్రమే.

పట్టణము :                                                                స్లమ్ పేరు :

. . . . . . . . .. . . .. .. .. .. .. . . స్వయం సహాయక సంఘ సమావేశ తీర్మానము

సంఘం కోడ్ :

సమావేశము సంఖ్య :                                                      సమావేశము తేది :

సంఘం బ్యాంకు పొదుపు ఖాతా నెంబరు :                                 బ్యాంకు పేరు మరియు శాఖ :

**అజెండా అంశము : అభయ హస్తం ఫించన్ మరియు భీమా పథకములో సంఘ సభ్యుల నమోదు గురించి**

. . . . . . . . .. . . .. .. .. .. .. . . స్వయం సహాయక సంఘ ప్రత్యేక సమావేశము తే. . . . . . . . . . . . దీన సంఘ లీడర్ అయిన శ్రీమతి . . . . . . . . . . . . . . . . . . . . . అధ్యక్షతన, సమయము . . . . . . గంటలకు నిర్వహించడము జరిగినది. ఈ సమావేశములో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము స్వయం సహాయక సభ్యులకు సామాజిక భద్రత కల్పించు ఉద్దేశ్యముతో ప్రవేశపెట్టిన అభయ హస్తం వ్యక్తిగత ధరఖాస్తులను పరిశీలించి అందులో పేర్కొన్న విషయములు అన్నియు వాస్తవము అని సభ్యులందరు చర్చించిన పిదప ధృవీకరిస్తూ మా సంఘ సభ్యులను భాగస్వామ్య ఫించన్ పథకములో నమోదు చేసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడం అయినది. మరియు సంఘ సభ్యులు అభయ హస్తం ఫించను పథకము క్రింద చెల్లించవలసిన వాటాధనము సొమ్ము మొత్తం రూ.. . . . . . . . . /-లు సంఘ నిధి నుంచి చెల్లించుటకు గాను నిర్ణయించి ఇట్టి మొత్తం రూ. . . . . . . . . . . . . /-లు సంఘ బ్యాంకు పొదుపు ఖాతా నుంచి . . . . . . . . . . . . . అభయ హస్తం వాటాధనము ఖాతాకు బదిలీ చేయవలసినదిగా మేనేజర్, . . . . . . . . . . . . . . . .. . .. .. .. .. .. . . బ్యాంకు శాఖ వారిని కోరుతూ తీర్మానించడం అయినది. సభ్యురాలి వారిగా చెల్లిస్తున్న వాటా ధనము మరియు సభ్యుల వివరములు క్రింద విధముగా ఉన్నవి.

| క్రమ సంఖ్య | సభ్యురాలి పేరు | భర్త/తండ్రి పేరు | సంఘములో చేరిన తేది | ఫించన్ కోసం చెల్లిస్తున్న వాటా ధనము | ఇతర చార్జీలు | మొత్తం చెల్లింపు | సంతకము |
|---|---|---|---|---|---|---|---|
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |
| | | | | | | | |

గ్రామ సంఘం లేదా స్లమ్ సమాఖ్య ధృవీకరణ : పైన తెల్పిన సభ్యుల వ్యక్తిగత ధరఖాస్తులు, స్వయం సహాయాక సంఘ పుస్తకములు అన్నియు పరిశీలించిన తరువాత మరియు గ్రామ సంఘ సమావేశములో పైన తెలిపిన సభ్యులందరిని అభయహస్తం ఫించన్ పథకములో నమోదు చేయుటకై సభ్యులందరు ఆమోదించి తీర్మానము ద్వారా సిఫారసు చేయడం అయినది.

**అధ్యక్షురాలు,**                                                          సి.సి / ఏ.పి.యం / కమ్యూనిటీ ఆర్గనైజర్/

గ్రామ సంఘం / స్లమ్ సమాఖ్య                                           టౌన్ ప్రాజెక్టు ఆఫీసర్

## ......................................... స్లమ్ సమాఖ్య / సంఘము తీర్మాణము

తేది ............................

మున్సిపల్ కమీషనర్ ......................................... పట్టణము వారికి ...................................

సమ్ ......................................... స్లమ్ సమాఖ్య / సంఘము వారు తెలియజేయునది.

మీ సూచన మేరకు నమోదు బృందాల ద్వారా సంఘాలు / సభ్యులకు అభయ హస్తం పథకం గూర్చి అవగాహన కల్పించి .............................. సంఘాల సభ్యుల ధరఖాస్తులను పూరించడం జరిగింది. అదేవిధంగా .............................. సంఘాల .............................. సభ్యులను అభయ హస్తం పథకంలో నమోదు చేయడం జరిగింది.

తేది .............................. నాడు జరిగిన మా స్లమ్ సమాఖ్య / సంఘాల సమావేశంలో వారి ధరఖాస్తులను పరిశీలించి మీ ఆమోదానికై ఈ తీర్మాణంతో జత చేసి మీకు సమర్పిస్తున్నాము.

ఇట్లు

| హోదా | పేరు | సంతకము |
|---|---|---|
| 1. అధ్యక్షురాలు | | |
| 2. ఉపాధ్యక్షురాలు | | |
| 3. కార్యదర్శి | | |
| 4. సహాయ కార్యదర్శి | | |
| 5. కోశాధికారి | | |
| 6. అభయ హస్తం కమిటీ మెంబర్ | | |

పేరు

.....................................,

సంతకం

.................................

# ...................................... స్వయం సహాయక సంఘ తీర్మాణము

తేది ..........................

...................................... స్లమ్ ...................................... స్లమ్ సమాఖ్య వారు తెలియజేయునది.

మీ సూచన మేరకు నమోదు బృందాల ద్వారా సభ్యులకు అభయ హస్తం పథకం గూర్చి అవగాహన కల్పించి ............................ మా సంఘ సభ్యుల ధరఖాస్తులను పూరించడం జరిగింది. అదేవిధంగా............................ సభ్యులను అభయ హస్తం పథకంలో నమోదు చేయడం జరిగింది.

తేది ............................ నాడు జరిగిన మా సంఘ సమావేశంలో వారి ధరఖాస్తులను పరిశీలించి మీ ఆమోదానికై ఈ తీర్మాణంతో జత చేసి మీకు సమర్పిస్తున్నాము.

ఇట్లు

| హోదా | పేరు | సంతకము |
|---|---|---|
| 1. అధ్యక్షురాలు | | |
| 2. ఉపాధ్యక్షురాలు | | |

పేరు

...................................,

సంతకం

...............................

సంఘం పేరు : ..............................................

**Form - 10**

కమీషనర్ ......................... పట్టణము, ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐ.కె.పి., అర్బన్

.................................. జిల్లా వారు వ్రాయు లేఖ.

తేది ..........................

**To,**

............................... బ్యాంక్,

............................... బ్రాంచ్ గారికి,

విషయము :- అభయహస్తం వాటా ధనం బదిలీకై మనవి.

మీ బ్యాంక్ నందు గల మా పట్టణ అభయహస్తం పింఛన్ ఖాతా నెం. ........................ నుండి **SERP** అభయహస్తం ఖాతా నెం. ........................ బ్యాంక్ ........................, ........................ బ్రాంచ్‌కు వాటాధనం మొత్తం రూ॥ ........................ లను బదిలీ చేయగలరని మనవి, చేస్తున్నాము.

ఇట్లు

1. మున్సిపల్ కమీషనర్

..................... పట్టణము

..................... జిల్లా

2. ప్రాజెక్ట్ డైరెక్టర్, ఐ.కె.పి.

అర్బన్

..................... జిల్లా

**అభయ హస్తం పింఛన్ పథకంలో డిమాండ్ నోటీసులు తిరిగి సమర్పించని సంఘాలకు నోటీసు**

టు

. . . . . . . . . . . . . . . . . . . . . . . .   స్లమ్ సమాఖ్య /  సంఘం

. . . . . . . . . . . . . . . . . . . . . . . . వార్డు

. . . . . . . . . . . . . . . . . . . . . . . . పట్టణము

ఈ క్రింది పేర్గొన్న సంఘాల వారికి అందజేసిన డిమాండ్ నోటీసు ప్రతులను తిరిగి ఆమోదించి కమీషనర్ కు సమర్పించలేదు కావునా, తే. . . . . . . . . . . . . . . . . .. దీ లోపల అట్టి నోటీసును అందజేసి, వాటా ధనం వారం రోజుల లోగా చెల్లించవలెను.  లేనిచో ఈ సంవత్సరం సభ్యత్వం పొందుటకు అనర్హులు.

| క్రమ సంఖ్య | సంఘం పేరు | బ్యాంకు ఖాతా నెం. | వాటా ధనం మొత్తం రూపాయలు | రిమార్కులు |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

మున్సిపల్ కమీషనర్

# అభయ హస్తం పింఛన్ పథకంలో అర్హత పొదని వారి వివరాల నివేదిక

టు

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .   స్లమ్ సమాఖ్య /  సంఘం

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . వార్డు

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . పట్టణము

| క్రమ సంఖ్య | సంఘం పేరు | సభ్యురాలి పేరు | భర్త/తండ్రి పేరు | అనర్హతకు కారణం |
|---|---|---|---|---|
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |
| | | | | |

పైన పేర్కొన్న సభ్యులు మూడవ స్థాయి పరిశీలనా బృదం నివేదిక మరియు మా నోటీసు మేరకు నిర్ణీత గడువు లోగా అందించని /అందించిన వారి అర్హతను పరిశీలించి అర్హత పొందని వారి వివరాలు మీకు సమర్పించనైనది.  ఈ సభ్యులు ఈ సంవత్సరం సభ్యత్వం పొందుటకు అనర్హులు.

మున్సిపల్ కమీషనర్